Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

శుక్రవారం
11 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 155
పేజీలు : 6
వెల : 3/-


# శుభ తెలంగాణ


ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar


## 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయండి

- కేరళ అసెంబ్లీ తీర్మానం
- 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది
- 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం
- దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం



## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు..

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- వర్లి శ్మశాన వాటికలో ముగిసిన అంత్యక్రియలు
- పలువురు ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొని రతన్ టాటాకు కడసారి కన్నీటి వీడ్కోలు
- కేంద్ర ప్రభుత్వం తరఫున హెూంమంత్రి అమిత్ షా హాజరు





## ఆదాయం లీకేజీని అరికట్టండి!

- వాణిజ్య పన్నులు, గనులు, ఇసుకపై దృష్టి పెట్టండి
- ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు
- ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి
- పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి
- స్వగృహ ఇళ్ల అమ్మకాలపై తొందరగా నిర్ణయం
- శాఖలు సమన్వయంతో రాబడి పెంచాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్
- కొత్తగా 28 సమీకృత గురుకులాలు
- కార్పొరేట్ స్థాయిలో.. ఒక్కోటి 20 ఎకరాల్లో
- ఉత్తర్వులు జారీ.. నేడు శంకుస్థాపనలు

3లో

# మాఫీ సొమ్ము వాపస్ కట్టండి

- వడ్డీ సహా రుణాలు చెల్లించండి
- పండుగ పూట రైతులకు బ్యాంకు నోటీసులు
- సింగారం రైతులకు ఏపీజీవీబీ తాఖీదులు
- నోటీసుల ఖర్చు కూడా రైతుల ఖాతాలోనే



**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తిచేశామని ప్రభుత్వం గొప్పగా ప్రకటించుకుంది. రూ. 2 లక్షల లోపు రుణాలన్నింటినీ చెల్లించేశామని సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులంతా ప్రతి వేదికపైనా చెప్పున్నారు. అయితే, రుణమాఫీపై సీఎం సహా మంత్రులు చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితికి పొంతనలేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు రుణమాఫీ కాని రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తున్నారు. తాము కూడా అర్హులమేనని, తమను కూడా రుణాల నుంచి విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నది. మాజీమంత్రి హరీశ్‌రావు ఇటీవల రుణమాఫీపై సమాచార హక్కు చట్టం కింద లీడ్ బ్యాంక్ భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) నుంచి సేకరించిన - మిగతా3లో

# చిత్తు చిత్తుల బొమ్మ

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



- గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్నంటాయి.
- పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా..
- మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది
- మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది.
- అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి.

**శుభ తెలంగాణ హైదరాబాద్**

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. గురువారం చివరి రోజైన సద్దుల బతుకమ్మ కావడంతో తెలంగాణ గల్లీగల్లీ నుంచి హైదరాబాద్ బస్తీల వరకు వేడుకలు ఆకాశాన్నంటాయి. ఇటు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో మంత్రి సీతక్క సహా పలువురు మహిళ నేతలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనగా.. మరోపక్క ఊరూవాడా పూలవనంలా మారిపోయింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఆటపాటలతో రాష్ట్ర వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో - మిగతా3లో



## ఎన్సీకి నలుగురు స్వతంత్రుల మద్దతు

- కాంగ్రెస్ సపోర్ట్ లేకుండా ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం
- ఆవిరయిన మెహబూబా ముఫ్తీ ఆశలు
- జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారనున్నది.
- మరోవైపు జమ్ము ప్రాంతంలో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ ఊహించినట్లుగానే 29 సీట్లు గెలుచుకున్నది

## ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్!





- ఆమ్రపాలి సహా 11 మంది అధికారుల విజ్ఞప్తికి కేంద్రం తిరస్కరణ...
- ఏపీకి వెళ్లాలని ఆదేశాలు
- తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరిన ఆమ్రపాలి, రొనాల్డ్ రోస్
- ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు

**శుభ తెలంగాణ హైదరాబాద్**

తెలంగాణలో కొనసాగుతున్న ఆమ్రపాలి కాటా, రొనాల్డ్ రోస్ తదితర అధికారులను ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణలోనే కొనసాగించాలన్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యంతరాలను కేంద్రం తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. కానీ వారి విజ్ఞప్తిని తిరస్కరించిన కేంద్రం... ఏపీకి వెళ్లాలని వారికి ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి - మిగతా3లో

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

**ముంబయి:** టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు ముగిశాయి. ముంబైలోని వర్లి శ్మశాన వాటికలో మహారాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించింది కేంద్రం తరపున హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు.

రతన్ టాటా ముంబైలోని బ్రీచ్ కాండీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఆయన భౌతిక కాయాన్ని ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం ముంబైలోని నారిమన్ పాయింట్లో ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఉంచారు. సినీ, రాజకీయ, వ్యాపార దిగ్గజాలు రతన్ టాటాకు కడసారి నివాళులర్పించారు. సాయంత్రం 4 గంటలకు రతన్ టాటా భౌతిక కాయాన్ని ఎన్‌సీపీఏ నుంచి అంతిమ యాత్రగా వర్లి శ్మశాన వాటికకు తీసుకెళ్లారు. అక్కడ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. పలువురు ప్రముఖులు ఈ అంత్యక్రియల్లో పాల్గొని రతన్ టాటాకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు.



**కడచూపుకు తరలివచ్చి..**

అంతర్జాతీయ స్థాయి సంస్థను నెలకొల్పి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించి, తన సంపాదనలో 60 శాతానికిపైగా పేదల సంక్షేమానికి ఖర్చు పెట్టిన టాటా గ్రూప్ మాజీ చైర్మన్ రతన్ నావల్ టాటా(86) బుధవారం రాత్రి మరణించారు. రెండు దశాబ్దాలకు పైగా టాటా గ్రూప్‌నకు అధిపతిగా ఉన్న రతన్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో దక్షిణ ముంబైలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ.. పరిస్థితి విషమించి బుధవారం రాత్రి 11.30 గంటలకు తుది శ్వాస విడిచారు. న్యూయార్క్‌లోని ఇథాకాలోని కార్నెల్ యూనివర్సిటీలో చదువుకున్న రతన్ టాటా 1962లో భారత్‌కు తిరిగి వచ్చి కుటుంబాన్ని పోషించడానికి ఓ దుకాణంలో పనిచేశారు. డిసెంబర్ 28, 1937న నావల్ టాటా, సూని టాటా దంపతులకు పార్సీ జొరాస్ట్రియన్ కుటుంబంలో రతన్ టాటా జన్మించారు. రతన్‌కు జిమ్మీ నావల్ టాటా, నోయెల్ టాటా అనే సోదరులున్నారు. రతన్ టాటా, ఆయన తమ్ముడు జిమ్మీ ముంబయి డౌన్‌టౌన్‌లో నివసించే అమ్మమ్మ నవాజ్‌బాయి దగ్గర పెరిగారు. ఆయన పార్థివదేహాన్ని కడసారి చూసేందుకు వేల సంఖ్యలో నేతలు, ప్రముఖులు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు.

# కాప్రా డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ తల్లి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ.





**(శుభ తెలంగాణ/కాప్రా) :** కాప్రా డివిజన్‌లోని గాంధీనగర్ కాలనీలో శ్రీశ్రీ శ్రీ మైసమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో దుర్గామాత ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగ పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు, చిన్నారులు,కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,నిర్వహించి, బతుకమ్మను, ఆడుతూ, పాడుతూ, సంబరాలను, అంబరాన్నంటించారు. బతుకమ్మ వేడుకలు దుర్గా నవరాత్రులలో ముఖ్యమైన ఉత్సవంగా ప్రసిద్ధి పొందిన ఈ పండగలో,మహిళలు సంప్రదాయ వస్త్రాలు ధరించి, సంప్రదాయ పాటలతో మైత్రి భావాన్ని పెంపొందించారు. ఎంగిలిపువ్వులతో అలంకరించిన బతుకమ్మలను అమ్మవారికి అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నపిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొని పండుగను మరింత వేడుకగా మార్చారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై,ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. భక్తుల ఉత్సాహానికి తోడు, కార్యక్రమం,సజావుగా సాగేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక, ఏర్పాట్లు చేసింది. పండుగ ఆనం దాన్ని, పంచుకుంటూ,అమ్మవారి ఆశీస్సులు అందు కున్నారు. బతుకమ్మ పండగలతో మహిళలు తమ ఆచార వ్యవహారాలను గుర్తు చేసుకుంటూ, సామాజిక అనుబంధాన్ని పెంపొందించుకోవడం విశేషం. నిర్వాహకులు మాట్లాడు తూ, ఇలాంటి పండగలు సమాజంలో ఒకతరానికి ఒకతరం సంప్రదాయాల చాటును అందజేసే అవకాశం కల్పిస్తాయని తెలిపారు.

## నేషనల్ కాన్ఫరెన్స్ ఎల్పీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవం



నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేచర్ పార్టీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవాయ్ సుబహ్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. శ్రీగుఫ్వారా బిజ్‌బెహర్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే బషీర్ వీరే ఈ విషయాన్ని వెల్లడించారు. ఒమర్ అబ్దుల్లాను సీఎం పదవికి ఎన్నుకోవడం తమకు ఎమోషన్ మూమెంట్ అని మరో నేత సల్మాన్ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామన్నారు. జమ్మూ కశ్మీర్‌కు బలమైన, శక్తివంతమైన నాయకత్వం అవసరమని.. ఒమర్ అబ్దుల్లా కంటే గొప్పవారు ఎవరూ ఉండరని తానుకోవడం లేదని హస్నైన్ మసూది పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కృషి చేస్తామన్నారు. ఎన్‌సీ తన పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేస్తామన్నారు. ఫరూక్ అహ్మద్ షా మాట్లాడుతూ ప్రజలు నేషనల్ కాన్ఫరెన్స్‌పై విశ్వాసం చూపించారన్నారు. 2019 ఆగస్టులో తొలగించిన హక్కుల కోసం నేషనల్ కాన్ఫరెన్స్ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై దృష్టి పెడతామని జావేద్ బేగ్ పేర్కొన్నారు. ప్రజలు ఎన్‌సీకి ఓటు వేసి.. 2019 నాటి బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్పష్టంగా తిరస్కరించారన్నారు. జమ్మూ కశ్మీర్‌లోని ప్రతి అంశాన్ని బీజేపీ నిర్లక్ష్యం చేసిందని, ప్రజలు వారిని ఓటుతో ఓడించారన్నారు.

# 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయండి




**తిరువనంతపురం:** దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రణాళికను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కేరళ కోరింది. ఈ ప్రతిపాదన అప్రజాస్వామ్యమని ఆరోపించింది. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. కేరళ అసెంబ్లీ ఈ మేరకు గురువారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కేరళ సీఎం పినరయి విజయన్ తరపున ఆ రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎంబీ రాజేష్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. 'ఈ ప్రతిపాదన అప్రజాస్వామికం. దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం. ఖర్చులను తగ్గించడానికి, సులభతరమైన పాలనను నిర్ధారించడానికి సులభమైన మార్గాలున్నాయి. రాజ్యాంగంలోని ప్రధానమైన సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం, ప్రజల హక్కులను సవాలు చేయడం, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక స్వపరిపాలన హక్కులను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన ఉంది' అని అన్నారు. కాగా, 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదన అధికార కేంద్రీకరణకు దారితీస్తుందని మంత్రి ఎంబీ రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కేంద్రీకృత, ఏకీకృత పరిపాలనా వ్యవస్థను అమలు చేయడానికి బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండాలో ఇది ఒక భాగమని ఆయన ఆరోపించారు. మరోవైపు కేరళ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క శాసనసభ్యులైనా లేరు. అలాగే 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనకు వ్యతిరేకంగా తీర్మానం చేసిన మొదటి రాష్ట్ర అసెంబ్లీగా కేరళ నిలిచింది.

# ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్..



**చెన్నై:** లక్షద్వీప్, ఆగ్నేయ అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది మరింత బలపడి రానున్న రెండు రోజుల్లో వాయుగుండంగా మారే అవకాశముందని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పది జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. చెన్నై, తిరుప్పూర్, తంజావూరు, కోయంబత్తూర్, రాణిపేట తదితర జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశముంది. అలాగే, ఐదు జిల్లాలకు ఈ నెల 12వ తేది ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తిరునల్వేలి, కన్నియాకుమారి, తూత్తుకుడి, రామనాధపురం, తెన్‌కాశి తదితర జిల్లాల్లో ఈ నెల 12వ తేది భారీ నుంచి అతి భారీవర్షాలు కురువనున్నాయి. 13వ తేది తంజావూరు, తిరువారూరు, నాగపట్టణం, మైలాడుదుర్రై, అరియలూరు, పెరంబలూరు తదితర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినట్లు భారత వాతావరణ కేంద్రం తెలియజేసింది.

## ఆమె అడుగు పెట్టడంతోనే కాంగ్రెస్‌కు ఓటమి.. వినేష్ ఫోగట్‌పై బ్రిజ్ సంచలన వ్యాఖ్యలు



**చండీగఢ్:** హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఆ పార్టీ ఎమ్మెల్యే, స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగటే కారణమని డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వినేష్ వల్లే కాంగ్రెస్ పార్టీ సర్వ నాశమనమైందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్‌లో ఉండటమే హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమని పేర్కొన్నారు. "వో జహా జహా జాయేగీ, సత్యనాష్ హోగా (ఆమె ఎక్కడికి వెళ్లినా విధ్వంసమే)" అని విమర్శించారు. తన పేరు వాడుకుని వినేష్ జులానా సీటు నుంచి గెలుపొందారని, అందుకే తాను గొప్ప వ్యక్తినని పేర్కొన్నారు. "చాలా మంది %దీఫ్రీ% అభ్యర్థులు 'జాట్' జనాభా అత్యధికంగా ఉన్న స్థానాల్లో గెలిచారు. ఆందోళనలు చేసిన రెజ్లర్లు హరియాణాకు చెందిన హీరోలు కాదు. జూనియర్ రెజ్లర్లందరికీ కూడా వారు విలన్‌లే. వినేష్ గెలవడానికి నా పేరు వాడుకున్నారు. అందుకు నేను కారణమంటే నాకంటే గొప్ప వ్యక్తి ఎవరు. కానీ ఆమె గెలిచిం కాంగ్రెస్‌ను ఓడించింది" అని బ్రిజ్ భూషణ్ అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలలో జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వినేష్ గెలిచిన కొన్ని గంటల తరువాత బ్రిజ్ భూషణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో వినేష్ ఫోగట్, తోటి రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం కాంగ్రెస్.. వినేష్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది.

**వివాదమిదే..**

గతేడాది వరకు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్.. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే చీఫ్‌గా ఉన్న సమయంలో మహిళా రెజ్లర్లపై బ్రిజ్ భూషణ్.. లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడ్డారని.. రెజ్లర్లు సంచలన ఆరోపణలు చేశారు. ఇక వినేష్ ఫోగట్ సహా అగ్రస్థాయి రెజ్లర్లు దేశ రాజధాని ఢిల్లీతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిరసనలు, ఆందోళనలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అప్పుడు బీజేపీ తరపున ఎంపీగా ఉన్న బ్రిజ్ భూషణ్‌పై చర్యలకు పోలీసులు, ప్రభుత్వాలు వెనుకాడటంతో కోర్టులను ఆశ్రయించగా.. ఆయనపై కేసులు నమోదు చేయాలని కోర్టులు ఆదేశాలు జారీ చేశాయి. దీంతో ఆయనను డబ్లూఎఫ్ఐ చీఫ్ పదవి నుంచి తప్పించి కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఆయనపై కేసులు విచారణ దశలో ఉన్నాయి.

## ఎన్సీకి నలుగురు స్వతంత్రుల మద్దతు..



**శ్రీనగర్ :** జమ్ముకశ్మీర్ ంంంంఅసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ)కి నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. దీంతో జమ్ముకశ్మీర్‌లో మెజారిటీ పార్టీగా రాణించింది. కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీపై ఆధారపడకుండా సొంత బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి చేరింది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్సీ 42 సీట్లు, కూటమిలో భాగమైన కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు గెలుచుకున్నాయి. దీంతో కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లా సన్నద్ధమయ్యారు. కాగా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్యారే లాల్ శర్మ, సతీష్ శర్మ, చౌదరి మహ్మద్ అక్రమ్, డాక్టర్ రామేశ్వర్ సింగ్ తాజాగా ఎన్సీకి తమ మద్దతు ప్రకటించారు. దీంతో అసెంబ్లీలో మెజారిటీ మార్క్ అయిన 46 స్థానాలకు ఎన్సీ బలం పెరిగింది. ఈ నేపథ్యంలో కేవలం ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యుల సపోర్ట్ లేకుండానే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్సీకి వీలుంది. దీంతో జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరింత దిగజారనున్నది. మరోవైపు జమ్ము ప్రాంతంలో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ ఊహించినట్లుగానే 29 సీట్లు గెలుచుకున్నది. ముగ్గురు స్వతంత్రుల మద్దతుతో ఆ పార్టీ సంఖ్యా బలం 32కు చేరింది. అయితే మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) ఈ ఎన్నికల్లో కుప్పకూలింది. 2014లో 28 స్థానాలు గెలిచిన ఆ పార్టీ ఈసారి దారుణంగా మూడు సీట్లలో మాత్రమే గెలిచింది. దీంతో జమ్ముకశ్మీర్‌లో హంగ్ ఏర్పడితే కింగ్‌మేకర్ కావాలని భావించిన మెహబూబా ముఫ్తీ ఆశలు ఆవిరయ్యాయి.

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల



**అమరావతి:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల చేసింది. రాష్ట్రాల అభివృద్ధి, మూల ధన వ్యయానికి ఊతమిచ్చేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని కేంద్రం భావిస్తోంది. కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు, 2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే నెలవారీ పన్నుల వాటా రూ.89,086.50 కోట్లు కాకుండా... ఈసారి రూ.1,78,173 కోట్ల మేర పన్నుల వాటా విడుదల చేసినట్టు కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులోనే ఒక నెల ముందస్తు చెల్లింపు (అడ్వాన్స్ పేమెంట్)ను కూడా చేర్చినట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పన్నుల వాటా రూపంలో రూ.7,211 కోట్లు దక్కనుండగా... తెలంగాణకు రూ.3,745 కోట్లు లభించనున్నాయి. అత్యధికంగా ఉత్తరప్రదేశ్ కు రూ.31,962 కోట్ల మేర పన్నుల వాటా కేటాయించారు. బీహార్ కు రూ.17,921 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,987 కోట్లు, మహారాష్ట్రకు రూ.11,255 కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ.13,404 కోట్లు, రాజస్థాన్ కు రూ.10,737 కోట్లు, ఒడిశాకు రూ.8,068 కోట్లు పన్నుల వాటా రూపేణా దక్కనున్నాయి.

# ఆదాయం లీకేజీని అరికట్టండి!

**హైదరాబాద్ :** రాష్ట్ర ఖజానా ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజలపై భారం పడకుండా ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో ఆ దిశగా వచ్చిన ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. గనుల ఆదాయం పెంచడం, ఇసుక అక్రమాలను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయం జమయ్యేలా చూడటం, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లు అమ్మడం, వాణిజ్య పన్నుల్లో ఎగవేతలను అరికట్టడం, పరిశ్రమలకు ఉపయోగించని ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవడం తదితర మార్గాల ద్వారా ఆదాయాన్ని పెంచాలని ప్రా?థమికంగా నిర్ధారణకు వచ్చింది. ఆదాయ పెంపు మార్గాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం కీలక శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు.ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కతోపాటు ఆర్థిక, వాణిజ్య పన్నులు, గనులు, పురపాలక, గృహ నిర్మాణ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళ్తున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు. కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ.1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ప్రైవేటు సంస్థలకు కేటాయించిన ప్రభుత్వ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుంటే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయంపై ఇటీవలే హైకోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇలాంటి భూములు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ మేర ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వాదాయం పెంచేందుకు కీలక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త ఆదాయ మార్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్డు భవనాల ముఖ్య కార్యదర్శి వికాసరాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హౌసింగ్ కార్యదర్శి బుద్ధప్రకాష్ పాల్గొన్నారు.

# రైతు భరోసా జాడా పత్తా లేదు

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలను కష్టాలను వెంటాడుతూనే ఉన్నాయి. రేవంత్ పరిపాలనలో రైతు కంటి నిండా నిద్రపోయే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం పోరాటం, రైతుబంధు కోసం పోరాటం, రుణమాఫీ కోసం పోరాటం.. ఇలా అనేక రకాలుగా అన్నదాతలు రోడ్డెక్కుతూనే ఉన్నారు. చివరకు వరద పాలైన పంటలకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా రైతులను రేవంత్ ప్రభుత్వం నిలువునా మోసం చేసింది. వరదల్లో నిండా మునిగిన రైతాంగాన్ని.. వంచనతో మళ్లీ రేవంత్ సర్కార్ ముంచిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటే.. వేల ఎకరాలకే అరకొర సాయం చేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అని మండిపడ్డారు. 4.15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పిన మాటలు.. వ్యవసాయ శాఖ ఇచ్చిన నివేదిక వాస్తవం కాదా..?



అని కేటీఆర్ నిలదీశారు.
పంట నష్టం అంచనాలను తలకిందులుగా ఎందుకు మార్చేసారు..? ఏకంగా 3 లక్షల 35 వేల ఎకరాలు ఎట్లా ఎగిరిపోయాయి..? 79,574 ఎకరాలకే కంటి తుడుపుగా పరిహారం ఇచ్చి మమ అనిపించడం దారుణం..! అపార నష్టంతో అల్లాడుతున్న రైతుల ఆదుకునే విషయంలోనూ ఉదారంగా వ్యవహరించలేరా..? మానవత్వం ప్రదర్శించలేరా..? 5.20 లక్షల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్రం రిపోర్ట్ ఇచ్చింది నిజం కాదా..? ఇప్పుడు ఇంత భారీ కోతలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. పెట్టిన పెట్టుబడి కొట్టుకుపోయి.. రాళ్లు ఇసుక మేటలు వేసిన పొలాలను బాగుచేసుకోవడానికి మీరిచ్చే 10 వేలు ఏ మూలకూ సరిపోవు.. మరి అందులోనూ కుదింపులు చేయడం ఏమాత్రం సమంజసం కాదు..! అన్నదాత ఆపదలో వున్నప్పుడు ఆదుకోవడం.. ప్రభుత్వాల బాధ్యత..! ఆ బాధ్యత నుంచి తప్పించుకోకుండా నష్టం వాటిల్లిన ప్రతి ఎకరానికి పరిహారం అందించండి..! రుణమాఫీలో దగా జరిగింది.. రైతు భరోసా జాడా పత్తా లేదు.. వరదలు ముంచెత్తి నష్టాల్లో.. కష్టాల్లో కూరుకుపోయిన రైతులకు అండగా నిలవట్లేదు..! అన్నదాతపై ఎందుకీ వివక్ష..? అని రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

# చిత్తు చిత్తుల బొమ్మ

-మొదటిపేజీ తరువాయి

ముగుస్తున్నాయి. రాష్ట్ర ఆవిర్భావం నుంచే బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. దీంతోపాటు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించింది. బతుకమ్మల నిమజ్జనానికి ఊళ్లలో ఉండే చెరువులతో పాటు హైదరాబాద్ వాసులు తమ సమీప నీటి వనరులను ఉపయోగించుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాజ్‌భవన్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సతీమణి సుధాదేవ్ పాల్గొన్నారు. గవర్నర్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సంబురాలు జరుపుకుంటుండడంతో పూల పండుగ విశిష్టతను అధికారులు గవర్నర్ దంపతులకు అధికారులు వివరించారు.



**బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ**

తెలంగాణ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి సీతక్క బతుకమ్మ స్ఫూర్తితో ప్రకృతిని, చెరువులను కాపాడుకుందామని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. చెరువులకు బతుకమ్మకు అవినాభావ సంబంధం ఉందని.. చెరువులు నిండితేనే మన పంటలు పండుతాయన్నారు. పంటలు పండుతేనే మనం పండుగ చేసుకోగలుగుతామన్నారు. అందుకే అందరమూ చెరువులను కాపాడుకుందామని చెప్పుకొచ్చారు. బతుకు నిచ్చే పండగ బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు.
వర్షాకాలం ముగుస్తున్న సమయంలో బతుకమ్మ పండుగను జరుపుకుంటామని తెలిపారు. చెరువులకు పూజలు చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. చప్పట్లతో ఆడుతూ గొంతెత్తి పాడటం వల్ల ఆనందం, ఆరోగ్యం కలుగుతాయన్నారు. ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇచ్చి పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించుకుందామన్నారు. పూలను పూజిస్తూ, చెరువులను ఆరాధిస్తూ బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు అని మంత్రి సీతక్క వెల్లడించారు.

**కేటీఆర్ శుభాకాంక్షలు...**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని కేటీఆర్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుతమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీని డ్రైనేజీగా వదిలేశారు..

**ఉపముఖ్యమంత్రి భట్టి**

**హైదరాబాద్** ఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీని డ్రైనేజీగా వదిలేశారు భట్టిఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీ నదిని డ్రైనేజీగా వదిలేశారని ఉప ముఖ్యమంత్రి విక్రమార్క అన్నారు. గర్భంలో నివసిస్తున్న వారిని పరివాహకానికి దూరంగా పంపించం. మూసీ పరివాహకానికి దగ్గరలోనే ప్రభుత్వ భూముల్లో ఇళ్లను నిర్మించి ఇస్తాం. పట్టాలు లేనివారిని కూడా ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తాం. ఎస్ హెచ్ జి, మహిళా సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తాం అని తెలిపారు.



# త్వరలో మరో డీఎస్సీ, టెట్

**హైదరాబాద్ :** తెలంగాణలో త్వరలోనే టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఓ ఆూఅ ప్రక్రియ దాదాపు పూర్తి కాగా...వచ్చే నెలలో మరోసారి టెట్ ప్రకటన వెలువడనుంది. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం.. జనవరిలో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉంటుంది.
త్వరలోనే టెట్, డీఎస్సీ నోటిపికేషన్!
విద్యాశాఖలోని టీచర్ల ఖాళీలపై తెలంగాణ ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటికే 11,062 పోస్టుల భర్తీకి సంబంధించి దాదాపు ప్రక్రియ పూర్తి కావొచ్చింది. వీరందరికీ నియామకపత్రాలను కూడా అందజేయనున్నారు. త్వరలోనే పని చేసే ప్రాంతాలను కూడా ఖరారు చేయనున్నారు. ఇదిలా ఉంటే? మరికొన్ని ఖాళీలను గుర్తించి? వాటిని కూడా భర్తీ చేయాలని సర్కార్ భావిస్తోంది.కొద్ది నెలల కిందట అసెంబ్లీ వేదికగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసింది. ఇందులో భర్తీ చేసే ఉద్యోగాలతో పాటు నెలలను కూడా వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ముఖ్యమైన వివరాలను ఇక్కడ చూద్దాం?.
త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ – ముఖ్యమైన అంశాలు:
విద్యాశాఖలోని మరికొన్ని టీచర్ ఖాళీల భర్తీకి తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్ లో ఏమైనా ఖాళీలు ఉంటే? వాటిని కలిపి కొత్త నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది.
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం? వచ్చే నెల(నవంబర్)లో టెట్ నోటిఫికేషన్ రావాల్సి ఉంటుంది. టెట్ రాత పరీక్షలు వచ్చే ఏడాది జనవరిలో నిర్వహిస్తారు.
ఇక డీఎస్సీ నోటిఫికేషన్ కు సంబంధించిన ప్రకటన ఫిబ్రవరి 2025లో ఇస్తారు.
అప్లికేషన్ల స్వీకరణ తర్వాత ఏప్రిల్ 2025లో పరీక్షలు నిర్వహిస్తారు.
ఈ కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ లో 5 నుంచి 6వేల మధ్య టీచింగ్ ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంటుంది.
ఈ నోటిఫికేషన్ తర్వాత ఏప్రిల్ నెలలోనే మరోసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు.
మరోవైపు ఈ ఏడాది ఇచ్చిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో భాగంగా 10,006 మంది టీచర్లకే బుధవారం నియామక ఉత్తర్వులు ఇచ్చారు. వీరంతా త్వరలోనే విధుల్లో చేరనున్నారు. వీరి పోస్టింగులకు సంబంధించి ఇప్పటికే విద్యాశాఖ కసరత్తు షురూ చేసింది. దసరా తర్వాత వీరంతా విధుల్లో చేరుతారు.
ఇక ఈ నోటిఫికేషన్ లో 1056 టీచర్ పోస్టుల భర్తీకి బ్రేక్‌పడింది. కోర్టు కేసుల కారణంగా ప్రక్రియ నిలిచిపోయింది. ఈ పోస్టుల విషయంపై విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## మాఫీ సొమ్ము వాపస్ కట్టండి

-మొదటిపేజీ తరువాయి

సమాచారంలోనూ పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ కాలేదని తేలింది. దీనిని బలపరస్తూ తాజాగా మరో ఘటన జరిగింది. రుణాలు తీసుకున్న రైతులు వడ్డీతో సహా చెల్లించాలంటూ బ్యాంకుల నుంచి అందుతున్న నోటీసులు చూసి రైతులు ఆవేదన చెందుతున్నారు. హామీ ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం రుణాలు మాఫీ చేయకపోవడంతో పండుగ పూట బ్యాంకులు నోటీసులు పంపుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**నోటీసుకు అయిన ఖర్చు కూడా రైతు ఖాతాలోనే**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ముగ్గురు రైతులకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు నోటీసులు పంపింది. గ్రామానికి చెందిన రైతులు గెనమోని జంగయ్య నిరుడు రూ.1.60 లక్షలు (వడ్డీ రూ.6,032.11), రెండేండ్ల క్రితం ఉడుత పార్వతమ్మ రూ.1.30 లక్షలు (వడ్డీ రూ.12,429), ఏడాది కిందట నీలం వెంకటయ్య రూ.1.60 లక్షలు, పాడి కోసం అదనంగా రూ.50 వేల రుణాన్ని (వడ్డీ రూ.8,025) అచ్చంపేటలోని ఏపీజీవీబీలో తీసుకున్నారు. వీరు తీసుకున్నది రూ. 2 లక్షల లోపే అయినా రేవంత్ సర్కారు చేసిన రుణమాఫీ వీరికి వర్తించలేదు. పైగా అసలుతోపాటు వడ్డీ కలిపి చెల్లించాలని బ్యాంక్ నుంచి నోటీసులు అందాయి. అంతేకాదు, నోటీసు పంపేందుకు అయిన రూ. 59 కూడా మీ ఖాతాలోనే కలుపుతామని నోట్ పెట్టడం గమనార్హం.

## ఏపీ కేడర్‌కు ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్!

-మొదటిపేజీ తరువాయి

రేవంత్‌రెడ్డికి కేంద్రం షాక్ ఇచ్చింది. తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయా అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో 16లోగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.
ఐపీఎస్‌లు అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మొహంతిని కేంద్రం ఆదేశించింది. ఏపీ, తెలంగాణ కేడర్ విభజనపై కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉండగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. తాజా కేంద్రం నిర్ణయంతో ఆమె ఏపీకి వెళ్లనున్నారు. ఇది సీఎం రేవంత్‌రెడ్డికి ఓ విధంగా షాక్ అనే చెప్పాలి.
ప్రస్తుతం ఆమ్రపాలి కాటా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, రొనాల్డ్ రోస్ విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వారితో పాటు వాణీప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.
మొత్తం 11 మంది అధికారులు తెలంగాణ కేడర్ కావాలంటూ కేంద్రాన్ని కోరారు. కానీ వారి విజ్ఞప్తిని తిరస్కరించింది. అధికారులు అందరూ సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ... వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపించింది.

## బీజేపీ కార్యాలయానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మనుమరాలి పెళ్లికి కిషన్ రెడ్డిని ఆహ్వానించేందుకు వెళ్లిన మల్లారెడ్డి**

**కేంద్రమంత్రికి ఆహ్వాన పత్రికను అందించిన మల్లారెడ్డి**

**రేవంత్ రెడ్డి, చంద్రబాబులకూ ఇంతకుముందే ఆహ్వాన పత్రిక అందజేత**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. తన మనుమరాలి పెళ్లికి కేంద్రమంత్రిని ఆహ్వానించేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు. కిషన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నారని తెలియడంతో తన అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డితో కలిసి ఆయన నేరుగా అక్కడకు వెళ్లి పెళ్లి పత్రికను అందించారు. తన మనుమరాలి పెళ్లికి రావాలని ఆహ్వానించారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి వారికి కూడా ఆహ్వాన పత్రికను అందించారు.

## రతన్ టాటా మృతి యావత్ దేశానికి తీరని లోటు : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** ప్రముఖ పారిశ్రామిక వేత్త, గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందన్నారు. వారి నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆయన ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు రేవంత్ రెడ్డి.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతే గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించాలి

**హైదరాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ప్రస్తుతం కొనసాగుతున్న నియామకాలకు ఎస్సీ వర్గీకరణ వర్తింపజేస్తామని కాంగ్రెస్ సర్కార్ స్పష్టమైన ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేసి, కమిషన్ల పేరుతో జాప్యం చేసి, ఉన్న ఉద్యోగాలను కొల్లగొడుతాం అంటే మాదిగ జాతి ప్రజలు ఊరుకోరు అని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. గ్రూప్–1 పోస్టులకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే తమ బిడ్డలు పదేండ్లు నష్టపోతారని, ఐఏఎస్‌లుగా అవకాశాలు కోల్పోతారని మందకృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణ చేస్తామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లు వర్తింపజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని మందకృష్ణ గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి మరిచారు. వర్గీకరణ చేయకుండానే డీఎస్సీ పోస్టులు భర్తీ చేశారు. గ్రూప్–1 పోస్టులకు వర్గీకరణ వర్తింపజేయాలి. వర్గీకరణ తర్వాతే గ్రూప్–1 మెయిన్స్, గ్రూప్–2, గ్రూప్–3 పరీక్షలు నిర్వహించాలి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 2 నెలల్లో పూర్తి చేయాలని, అప్పటి వరకు కొత్తగా నోటిఫికేషన్లు జారీ చేయొద్దని రేవంత్ ఆదేశించారు. గ్రూప్–1, 2, 3 పరీక్షలు కూడా రెండు నెలలు ఆపి, రిజర్వేషన్లు పూర్తయ్యాకే పరీక్షలు నిర్వహించాలి. వర్గీకరణ చేయకుండా పరీక్షలు నిర్వహిస్తే ఉద్యమిస్తామని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

# సరస్వతీ పుత్రికలకు హరీశ్ రావు చేయూత

**సిద్దిపేట :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన అక్కచెల్లెళ్ళుఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆవేదనతో ఉన్నవారికి అండగా నిలిచిన హరీష్ రావు ఇద్దరు అక్కచెల్లెళ్ళ వైద్య విద్యకు 50వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన హరీష్ రావు.కేసీఆర్ ప్రభుత్వం లో ఏర్పాటైన ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో నిరుపేద విద్యార్థులకు సీట్లు దక్కాయని హర్షంప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లు సాధించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు వైద్య విద్యార్థులకు బాసటగా నిలిచిన మాజీ మంత్రి హరీష్ రావు.మరో సారి పేద విద్యార్థుల పై ఔదార్యాం చాటుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హరీశ్ రావు అనే పిలుపులోనే మానవత్వం. ఆయన మాట ఔదార్యం.. ఆయన మనసు ఉదారత అని చెప్పడం లో ఎలాంటి సందేహం లెదు అని మరో సారి నిదర్శనం అని చూపారు.

సిద్దిపేట పట్టణానికి చెందిన కొంక రామచంద్రం, శారద దంపతుల నలుగురు కుమార్తెలు ఎంబిబిఎస్ సీట్లు పొందారు ఈ సందర్భంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయం గురువారం రోజున మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు సరస్వతి పుత్రికలు అంటే మిరే అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ సిద్దిపేట పట్టణం కు చెందిన పేద దర్జీ దంపతుల కుమార్తెలు పట్టుదలతో కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేశారని, వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.పెద్ద కుమార్తె మమత 2018లో ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొంది డాక్టర్ చదువు పూర్తి చేసుకుంది. రెండో కుమార్తె మాధవి 2020లో ఎంబిబిఎస్‌లో అడ్మిషన్ పొందగా, ఈ సంవత్సరం మరో ఇద్దరు కుమార్తెలు రోహిణి, రోషిణి ఎంబిబిఎస్‌లో అడ్మిషన్ పొందారని కేసిఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ బిడ్డలు ఇక్కడే ఎంబిబిఎస్ చదవగలుగుతున్నారన్నారు. తెల్ల కోటు విప్లవంతో పేద విద్యార్థులు వైద్యవిద్య కలను సాకారం



చేసుకుంటున్నారు. కేవలం 10 వేల రూపాయల ఫీజుతో డాక్టర్ చదువులు చదవగలుగుతున్నారు. ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తెచ్చిన అద్భుతమైన మార్పని చెప్పారు. పిల్లల హాస్టల్ ఖర్చుల విషయంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని కొంక రామచంద్రం దంపతులు హరీష్ రావు దృష్టికి తీసుకురాగా వారికి 50 వేల ఆర్థిక సహాయం అందించారు భవిష్యత్ లో ఏ అవసరం ఉన్న నా వద్దకు రావాలని చెప్పారు.సిద్దిపేట నా కుటుంబం అనే మాట విన్నాం కానీ నేడు ప్రత్యక్షంగా చూసాం.సిద్దిపేట నా కుటుంబం అన్న మాట హరీష్ రావు నోటా విన్నాం కానీ, నేడు ఇంటికి వస్తే తెలిసింది నిజం గా హరీష్ సిద్దిపేట కు కుటుంబ పెద్ద దిక్కు అని, మా పిల్లలకు ఎంబీబీస్ సీట్లు వచ్చాయి అని సంతోషాన్ని పంచుకుందాం అని వచ్చాము. మాకు మా ఆర్తిక పరిస్థితి తెల్సుకొని మాకు ఆర్థిక సహాయన్ని అందించిన హరీష్ అన్నకు ధన్యవాదాలు చెప్పారు. అన్న మంత్రి హరీష్ రావు నాకు చేసిన సహాయం కు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటానని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి

**కరీంనగర్ :** గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.. గురువారం కరీంనగర్ బైపాస్ రోడ్డులో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గీత కార్మికులకు ఆధునిక టెక్నాలజీతో తయారుచేసిన కాటమయ్య రక్ష కిట్లు సేఫ్టీ కిట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గీత కార్మికులు చెట్టుపై నుంచి పడకుండా ఈ సేఫ్టీ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గురువారం వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో పదివేల కిట్లను గీత కార్మికులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గీత కార్మికులందరూ కిట్లను సద్వినియోగం చేసుకునేలా సంఘం నాయకులు, అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో వెయ్యి మంది గీత కార్మికులకు పైగా సేఫ్టీ కిట్ల వినియోగంపై శిక్షణ ఇచ్చామన్నారు. ఐఐటీ హైదరాబాద్ వారు ఈ కిట్టు నాణ్యతను ధ్రువీకరించారని, రాష్ట్రంలోని 1,85,000 మంది గీత కార్మికులందరికీ అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని. నేడు హుస్నాబాద్, ధర్మపురి, మానకొండూర్, మంథనిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఒక్కో పాఠశాలకు రూ.180 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వసతి గృహాలను, గురుకులాలను అధికారులు సందర్శించి, విద్యార్థులకు సౌకర్యాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలన్నారు. సమస్యలు ఉంటే తన



దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ ఐలేందర్ ,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహాగౌరి అవతారంలో బాసర సరస్వతి అమ్మవారు

**నిర్మల్ :** నిర్మల్ జిల్లా ప్రస్తుత పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి క్షేత్రంలో శ్రీ శారదీయ శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి ఈరోజు 8వ రొజు అమ్మవారు "మహాగౌరి"దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారు తెల్లటి వృషభ వాహనం (ఎద్దు)పై ఆసీనులై చతుర్భుజాలు కలిగి త్రిశూలం డమరుకము, వరముద్ర అభయముద్రలతో భక్తులను అనుగ్రహిస్తోంది. వైదిక బృందం అమ్మవారి సన్నిధిలో చతుషష్టి ఉపచార పూజలు గౌరీ నామార్చన నిర్వహించి చక్కెర పొంగలి ని నైవేద్యంగా అమ్మవారికి నివేదించారు. అక్షరాభ్యాస మండపంలో క్యూలైన్లో భక్తులకు మహిళలకు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ ఈఓ విజయ రామారావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ల తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలకు అతీతమైన బతుకమ్మ పండుగ ప్రధానంగా గౌరీ దేవతను ఆరాధించే తత్వంతో విరాజిల్లే పండుగ గా ఈ ప్రాంత ప్రజలలో ఇమిడిపోయింది. శివుని భార్య అయిన గౌరీ దేవత అమ్మవారి అసలు పేరు పార్వతి(ఉమ)గా గణేశుడు మరియు కార్తికేయుల తల్లి గా శాక్త విశ్వాసంలో అమ్మవారు విష్ణువు సోదరిగా పరిగణించ బడుతుంది. గౌరీ దేవత లలితా మహా త్రిపురసుందరి యొక్క పూర్తి అవతారంగా భక్తులు భావిస్తారు.

## సైదాబాద్‌లో వైభవంగా దేవి మాతాకి చౌకీ

**హైదరాబాద్ :** సైదాబాద్ వినయ్ నగర్ కాలనీలో బీజేపీ నేత చికోటి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా దేవి మాతా కీ చౌకీ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకలలో భాగంగా బుధవారం రాత్రి నిర్వహించినమాతా జాగరణ అందరిని విశేషం గా అక్కట్టుకుంది. రాత్రి 7 గంటల నుంచి తెల్లవారు జామున వరకు సాగిన జాగరణ్ భక్తి పాటలు.బజానలతో భక్తులు తన్మయత్వం చెందారు. ఈ వేడుకలకు సైదాబాద్. మాదన్నపేట .మలక్ పేట.పాతబస్తీ పరిసరాలకు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం

# అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష

భూపాలపల్లి : కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు కాళేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చేసిన సలహాలు, సూచనలు మేరకు దేవస్థానం అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ నివేదికలను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరి నదిలో భక్తులు వ్యర్థాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, క్షేత్రంలో వాహనదారుల నుండి టోల్ వసూలు వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో ఘాట్ వద్ద పారిశుధ్య పనులు, స్నాన ఘట్టాలు, అస్థికలు నిమజ్జనం ఘాట్ వద్ద విడిచిన బట్టలు, వ్యర్థాలు ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు, పారిశుధ్య కార్మికులు నియామకాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పిండప్రదానాలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 100 గదుల సత్రం, అన్నదాన సత్రం, యాత్రికుల సౌకర్య కేంద్రం త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి వద్దన భక్తులు బట్టలు మార్చుకునేందుకు శాశ్వత ప్రాతిపదికన గదులు ఏర్పాటుతో పాటు షవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సులబ్ కాంప్లెక్స్ నుండి మురుగునీరు గోదావరిలో కలువకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ పరిసరాల్లో శివనామం మార్మోగల్ మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి వద్ద భక్తులు పరిశుభ్రత పాటించే విధముగా అవగాహన కొరకు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాసిస్త్యాన్ని కాపాడేందుకు భక్తులు దేవాలయ పరిసరాల్లో మద్యం, మాంసాహారం నిషేధమనే తెలియ చేయు హోర్డింగ్స్ ఏర్పాటుతో మహిళలను, పురుషులను



పరిశీలించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు గుర్తించడానికి అనువుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. శాశ్వత మరుగుదొడ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. రానున్న జనవరి మాసం వరకు 100 గదుల సత్రం పూర్తి చేయాలని పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సైడ్ డ్రైన్లు, మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ ఆమోదం ద్వారా ఫర్నీచర్ కోనుగోలు చేయకున్నట్లు తెలిపారు. సోలార్ విద్యుత్, ఆర్ ఓ ప్లాంటు, బయో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. కాళేశ్వరం వచ్చే భక్తులు ఎక్కడి నుండైనా రూములు బుక్ చేసుకునేందుకు ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తేవాలని దేవస్థానం ఈ ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, దేవస్థానం ఈ ఓ మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవ ఆఫర్లు

**హైదరాబాద్ :** చలనచిత్ర రంగంలో విశిష్ట నటులుగా వెలుగొందుతున్న మరియు రాజకీయ రంగంలో హిందూపురం ఎమ్మెల్యేగా రాణిస్తున్న నందమూరి బాలకృష్ణ ఈరోజు వారాహి సిల్క్స్ షోరూం ను జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్, హైదరాబాద్ వద్ద అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాహి సిల్క్స్ అటు సాంప్రదాయ వస్త్రాలకు ఇటు ఫ్యాషన్ వస్త్రాలకు వారధిగా నిలుస్తుంది అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారాహి సిల్క్స్ ప్రచార కర్త అయిన వర్తమాన సినీ నటి మీనాక్షి చౌదరి పాల్గొన్నారు.. తమ వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవం సందర్భంగా ఖాతాదారులకు అమూల్యమైన ఆఫర్లను మరియు కానుకలను ప్రవేశ పెడుతున్నామని దసరా మరియు దీపావళి పండుగలు వివాహాది వేడుకలకు కుటుంబం అంతటికి కావలసిన వస్త్రాలను కొనుగోలు చేసి అద్వితీయమైన ఆఫర్లను అందుకోవలసినదిగా నిర్వాహకులు వారు అభ్యర్థించారు. తమ షోరూం నందు అన్ని రకాల వేడుకలకు కావలసిన పట్టు చీరలు దగ్గర నుంచి కాటన్ చీరలు వరకు, సంప్రదాయ వస్త్రాల నుండి ఫ్యాషన్ వస్త్రాలు వరకు అందుబాటులో ఉంటాయని వివరించారు. మా ఖాతాదారులకు నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే అందిస్తామని వారు చెప్పారు. వారాహి సిల్క్స్ ప్రారంభం సందర్భంగా బంగారు కానుకలు రూ.1,00.000/- కొనుగోలు పైన 2 గ్రాముల బంగారు నాణెం, రూ.50,000/- కొనుగోలు పైన 1 గ్రాము బంగారు నాణెం మరియు రూ.25,000/- కొనుగోలు పైన అర గ్రాము బంగారు నాణెం అందిస్తున్నారు. అలాగే ప్రతి యాభై వేలు రుపాయలు పైబడిన కొనుగోలు పైన ఒక లక్కీ కూపన్ అందచేసి, లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేసి వరుసగా రూ.5 లక్షలు, రూ.3 లక్షలు మరియు రూ.2 లక్షలు విలువైన అన్ కట్ డైమండ్ నెక్లెస్ లను ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులుగా అందచేస్తామని చెప్పారు. ఈ ఆఫర్లు షోరూం ప్రారంభమైన అక్టోబర్ 10వ తేదీ నుండి అక్టోబర్ 30 వరకు మాత్రమే అమలులో ఉంటాయని, అందరు ఈ సువర్ణ అవకాశాలను వినియోగించు కోవలసినదిగా కోరుతున్నారు.

## మంత్రి కొండా సురేఖకు సమన్లు జారీ

**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖకు కోర్టు సమన్లు జారీ చేసింది. నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ దావా పిటిషన్ లో మంత్రి కొండ సురేఖకు సమన్లు జారీ అయ్యాయి. ఈనెల 23వ తేదీన వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖ ను కోర్టు ఆదేశించింది. గురువారం నాడు నాగార్జున పిటిషన్ లో రెండో సాక్షి వెంకటేశ్వర వాంగ్మూలం పూర్తి చేసారు. నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్ట్ తదుపరి విచారణ ఈనెల 23 కు వాయిదా వేసింది.

## మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో లక్ష్మారెడ్డి

**హైదరాబాద్ :** హైటెక్స్ లో జరిగిన నలమాద పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గోన్నారు.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని.. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని కేఎల్ఆర్ ప్రార్థించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, వెంకటేష్ గౌడ్, ధన్ రాజ్ గౌడ్ సహా పలువురు నేతలు నివాళులర్పించారు.

## పోలీస్ స్టేషన్లోనే మహిళా పోలీసుకు రక్షణ కరువు

**మెదక్ :** ఎస్సై వేధిస్తున్నాడంటూ పోలీస్ స్టేషన్లోనే మహిళా ఏఎస్సై ఆత్మహత్యయత్నం చేసింది. మెదక్ - చిలిప్చేడ్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ఎస్సై యాదగిరి వేధిస్తున్నారంటూ ఏఎస్సై సుధారాణి ఆవేదన వ్యక్తం చేసింది. విధులు సక్రమంగా నిర్వహిస్తున్నా విధులకు హాజరు కానట్లు కానిస్టేబుల్స్ తో



అబ్సెంట్లు వేయిస్తున్నట్లు తెలిపింది. కావాలని ఎస్సై యాదగిరి కక్షపూరితంగా దుర్భాషలడుతూ తనను మానసికంగా వేధిస్తున్నాడని పోలీస్ స్టేషన్లో ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమెను చికిత్స కోసం జోగిపేట ఆసుపత్రికి తరలించారు.

## రతన్ టాటా మరణం పట్ల టాలీవుడ్ సినీ ప్రముఖులు సంతాపం



**హైదరాబాద్ :** దిగ్గజ పారిశ్రామివేత్త, రతన్ టాటా మాజీ ఛైర్మన్ రతన్ టాటా మరణం పట్ల టాలీవుడ్ ప్రముఖులు సంతాపం తెలిపారు. రతన్ టాటా మృతిపట్ల నటుడు, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. రతన్ మరణం దేశానికి తీరని లోటు అని, భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఆదర్శం అని ప్రశంసించారు. ఉప్పు నుంచి మొదులుకొని విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనిస్తుందన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని పవన్ ప్రశంసించారు.భారత దేశం ఇప్పటి వరకు చూసిన గొప్ప దార్శినికుల్లో ఆయన ఒకరని మెగాస్టార్ చిరంజీవి ప్రశంసించారు. సేవలో రతన్‌ను మించిన వారు లేరని, పరోపకారి అని, అసాధరణ మానవుడు అని కొనియాడారు. భారత దేశం నిర్మాణంలో అద్భుతంగా కృషి చేశారరన్నారు. రతన్ మృతి భారతీయులకు బాధాకరమైన రోజు అని చిరు తెలిపారు.రతన్ టాటా ఔదార్యం, వివేకం, నిబద్ధత ప్రపంచంపై చెరగిని ముద్ర వేసిందని సూపర్ స్టార్ మహేశ్ బాబు తెలిపారు. పారిశ్రామిక రంగంలో ఓ దిగ్గజాన్ని కోల్పోయామన్నారు. ఆయన ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపి ఎప్పటికీ జీవించే ఉంటారని, గొప్ప వ్యక్తికి వీడ్కోలు పలుకుతున్నామని మహేష్ బాబు పేర్కొన్నారు.రతన్ తెలివితో ఎంతో మంది జీవితాలను మార్చేశారని టాలీవుడ్ నటుడు ఎన్‌టిఆర్ తెలిపారు. భారత దేశం ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటుందని, ఆయనది బంగారంలాంటి హృదయం అని, టాటా ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని ఎన్‌టిఆర్ తెలిపారు.

## మరో సాఫ్ట్ వేర్ కంపెనీ మోసం

**హైదరాబాద్ :** మాదాపూర్ లో ఉద్యోగాలు ఇస్తామని డబ్బులు వసూలు చేసిన సాఫ్ట్వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. సినార్జీ యూనివర్సల్ కంపెనీ, ఉద్యోగా లు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసింది. మాదాపూర్ కావూరి హిల్స్ లోని వివి చాంబర్స్ నాలుగో అంతస్తులలో సినార్జీ యూనివర్సల్ కంపెనీ వుంది. ఉద్యోగాలు ఇస్తామని ఒక్కొక్కరి దగ్గర నుండి 3 లక్షల రూపాయలు వసూలు చేసింది కంపెనీ యజమాన్యం.. లెటర్ ఆఫర్ చేతికిచ్చి వర్క్ ఫ్రొం హోమ్ అని చెప్పి ఆరు నెలలు గడిపింది. 500 మంది దగ్గర డబ్బులు వసూలు చేసింది. గత ఆరు నెలల నుండి జీతాలను చెల్లించడం లేదని కంపెనీ యజమాన్యాన్ని ఉద్యోగులు ప్రశ్నించారు. కంపెనీకి ప్రాజెక్టు లేవు అని కంపెనీ యజమాన్యం అంటుందని ఉద్యోగులు మాదాపూర్ పోలీసులకు పిర్యాదు చేసారు.

# ఎల్ఆర్ఎస్ సర్వేను పక్కాగా నిర్వహించాలి





**కామారెడ్డి, శుభ తెలంగాణ** ఎల్.ఆర్.ఎస్. సర్వే ను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున పిట్లం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎల్.ఆర్.ఎస్. తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తూ, రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎన్.సి. సెంటర్ రిజిస్టర్ లను పరిశీలించారు. స్టార్స్ ను తనిఖీ చేస్తూ మందులను సక్రమంగా పంపిణీ చేయాలని, పనికిరాని ఎక్విప్మెంట్ లను తీసివేయాలన్నారు. లాబరేటరీ లో చేస్తున్న పరీక్షలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో టాయిలెట్స్ లేని కారణంగా సిబ్బందికి ఇబ్బందులు కలుగుతున్నాయని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం



లోని ప్రజా పాలన కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ ను పరిశీలించి నిర్వహణ సరిగా లేదని, ఇంటింటి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి సెగ్రిగేషన్ చేయాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా లేనందున ఏం. పి. ఒ., పంచాయతీ కార్యదర్శి లకు నోటీసు జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. రవీంద్ర కుమార్, డా. విజయ లక్ష్మి, మండల పరిషత్ అధికారి వి.కమలాకర్, తహసీల్దార్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ పండగ సంబరాల్లో పాల్గొన్న మొహమ్మద్ షబ్బీర్ అలీ మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి, శుభ తెలంగాణ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు, బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతు మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ సందడి చేశారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారన్నారు. బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపుప్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి అడపడుచు ముందుంటున్నారు. వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నుడా ఛైర్మన్ గా కేశ వేణు



**నిజామాబాద్,శుభ తెలంగాణ** నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(నుడా) ఛైర్మన్ గా కేశ వేణు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వేణుకు నియామక ఉత్తర్వులు అందజేయనున్నట్లు తెలిసింది నగరానికి చెందిన కేశ వేణు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత. ప్రస్తుతం పార్టీ నగర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

## దుర్గామాత మండపంలో సహస్ర దీపోత్సవ కార్యక్రమం



**పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూంశుభ తెలంగాణ** మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవి మండపం వద్ద శరన్నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రులు సందర్భంగా గ్రామ అర్చకులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో సహస్ర దీపలంకరణ నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ, కమిటీ సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి మృతి



**కాల్వ శ్రీరాంపూర్ శుభ తెలంగాణ :** కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి మృతి చెందిన సంఘటన గంగారం గ్రామంలో చోటుచేసుకుంది గంగారం గ్రామానికి చెందిన కోక్కిస రవీందర్ గౌడ్ 1995లో టిడిపి నుండి కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి గా గెలుపొంది 5 సంవత్స రాలు కొనసాగారు 1999 సంవత్సరంలో పెద్దపల్లి నియోజ కవర్గం నుండి శాసనసభ్యులుగా ఇండిపెండెంట్ అభ్యర్థిగాపోటీ చేసి ఓటమి పాలయ్యారు 2004 సంవత్సరంలో గంగారం గ్రామ సర్పంచిగా ఎన్నికై 5 సంవత్సరాలు కొనసాగారు ఆ తర్వాత కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొన్ని రోజులు కొనసాగారు తర్వాత సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు అయితే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం ఆరోగ్యం క్షీణించి మృతి చెందారు ఆయన మృతి పట్ల మండల ప్రజలతోపాటు గంగారం గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేశారు

# ప్రణాళికలతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి





**కామారెడ్డి, శుభ తెలంగాణ** కామారెడ్డి/కళాశాల విద్యార్థులు తరగతులకు హాజరయ్యే విధంగా మోటివేషనల్ తరగతుల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లాలో ఇంటర్మీడియట్ తరగతులలో ఉత్తీర్ణత శాతం రాష్ట్రంలో చివరి స్థానంలో ఉందని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం చాలా పెంచాలని, అందుకు ముందస్తు ప్రణాళికలతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్లాస్ లకు తప్పని సరిగా హాజరయ్యే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. మోటి వేషనల్ సినిమాలను ప్రదర్శించాలని సూచించారు. ప్రతీ నెల పేరెంట్స్ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. తరగతి గదిలో బోధన విషయాలతో పాటు, నోట్స్ ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలు సన్నద్ధులు కావడానికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. కొన్ని కళాశా లల్లో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉందని, అట్టి కళాశా లలో ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధన అధిం చాలని తెలిపారు. విద్యార్థుల హాజరు విషయంలో ఆయా సబ్ కలెక్టర్, ఆర్డీఓ ల సహకారం తీసుకో వాలని సూచించారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు కళాశాలలను విజిట్ చేయాలని తెలుపడం జరుగుతుందని అన్నారు. ఐ. ఐ.టీ. లో అడ్మిషన్స్ పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఆర్టీసీ బస్సుల విషయం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ తో మాట్లాడతానని తెలిపారు. వచ్చే రోజుల్లో తన పర్యటనలలలో జూనియర్ కళాశాల లను తనిఖీ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ, విద్యార్థులు అడ్మిషన్స్ తీసుకోవడం వరకు మాత్రమే జరుగుతున్నదని, తర్వాత క్లాస్ లకు హాజరు కావడం లేదని, పొలం పనులకు, ట్రాక్టర్స్ నడపడానికి, ఇతర పనులకు వెళుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు ఆర్.టీ.సి. బస్సుల సౌకర్యం సరిగా లేదని, కళాశాలలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని, సాయంత్రం 4 గంటల తరువాత బస్సులు లేకపోవడం వలన విద్యార్థులు 3 గంటలకు వెళ్లి పోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సలాం, కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో వ్యవసాయ కూలీ మృతి



**అడవిదేవులపల్లి : శుభ తెలంగాణ** దామచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమీ పిడుగు పడడంతో మృతి చెందారని అడవిదేవులపల్లి ఎస్సై శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హన్మి మిగతా ఏడుగురు తో కలిసి అడవిదేవులపల్లి మండల శివారులో గల మిరప తోటలో కలుపు తీయుటకు వెళ్లారు మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో వర్షం పడడంతో వేప చెట్టు కిందికి మిగతా కూలీలతో కలిసి వెళ్లారు చెట్టు కింద కూర్చున్న సమయంలో భారీ శబ్దంతో చెట్టు పై పిడుగు పడడంతో పాతులోతు హన్మీ అక్కడికక్కడే మృతి చెందారు వృత్తిరాలు వయసు ( 55 ) మిగతా ముగ్గురు తేజావత్ సక్రియ , తేజవత్ కళావతి , పాతలోతు గూగ వీరు ముగ్గురు స్పృహ కోల్పోవడంతో మిగతా పక్కన ఉన్నవారు. భయంతో కేకలు వేయడంతో పక్క పోలం వారు వెంటనే వారి సంబంధికులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులతో కలిసి వెళ్లి స్పృహ కోల్పోయిన వారిని మృతురాలను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. మృతురాలు పెద్ద కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్నారు పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ తరలించడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న ఎసిపి గజ్జి కృష్ణ

**కంకణాల రాజిరెడ్డి తల్లికి నిత్యవసర వస్తువుల పంపిణీ**




**కాల్వ శ్రీరాంపూర్: శుభ తెలంగాణ:** మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన నక్సలైట్ కంకణాల రాజిరెడ్డి యొక్క తల్లి ని పరామర్శించి వారి స్థితిగతులను తెలుసుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్. ఈ సందర్భంగా వారి తల్లికి పండ్లు బియ్యం, డబ్బులు ,సహాయం చేసి దసరా పండుగకు ఆమెకు నూతన చీర అందజేశారు ఇంత మంచి మనసున్న ఏసీపీకి మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు

## కొక్కీస రవీందర్ గౌడ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించిన సారయ్య గౌడ్

**కాల్వ శ్రీరాంపూర్: శుభ తెలంగాణ:** కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి కొక్కీస రవీందర్ గౌడ్ మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన కాల్వ శ్రీరాంపుర్ మాజీ జెడ్పిటిసి గోపగోని సారయ్య గౌడ్, కమాన్ పూర్ మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, ఈ సందర్భంగా గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ కొక్కీస రవీందర్ గౌడ్ అహర్నిశలు ప్రజల కోసమే పనిచేశాడని గతంలో కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసిగా గంగా రం గ్రామ సర్పంచ్ గా కొనసాగారని మండల గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధికి కృషి చేశాడని ఆయన సేవలు మరువలేనివని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ఈ అందాల ముద్దుగుమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు



**కాల్వ శ్రీరాంపూర్ శుభ తెలంగాణ** మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఉషన్న పల్లి గ్రామంలోని ఆవుల సునీత తిరుపతి దంపతుల పెద్ద కూతురు ఆవుల రుతిక్ష గురువారం నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ పాపకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి అలాగే స్నేహితులు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ చిన్నారి ముద్దుగుమ్మ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిద్దాం

# ఆ సమస్యతో బాధ పడుతున్నారా?



రక్తహీనత అనేది ఒక తీవ్రమైన సమస్య.. ఇది శరీరంలో ఐరన్ లోపం కారణంగా సంభవిస్తుంది. దీని వల్ల నిత్యం అలసట, తలనొప్పి, ఆకలి లేకపోవడం, చిరాకు, జుట్టు రాలడం, గోళ్లు బలహీనపడడం, ఊపిరి ఆడకపోవడం, నోటిపూత, నిలబడితే కళ్లు తిరగడం, వికారం, లైంగిక కోరికలు కలగకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా, రక్తహీనత 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, గర్భిణీలు, రుతుక్రమం ఉన్న స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులలో ఎక్కువగా కనిపిస్తుంది. మన శరీరం సరిగా పనిచేయడానికి రక్తం చాలా ముఖ్యమైనది. దాని సహాయంతో మాత్రమే ఆక్సిజన్ అన్ని భాగాలకు చేరుకుంటుంది. అటువంటి పరిస్థితిలో, ఎక్కువ కాలం ఇనుము లోపాన్ని విస్మరించడం పెను ప్రమాదంలో పడేలా చేస్తుంది.. మీరు కూడా, రక్తహీనత లక్షణాలను ఎదుర్కొంటుంటే, మీ ఆహారంలో ఈ 5 ఆహార పదార్థాలను చేర్చుకోండి.. వీటిని రెగ్యులర్ గా తినడం రక్తహీనత సమస్యను అనతి కాలంలోనే అధిగమించవచ్చు..

**బీట్‌రూట్:** బీట్‌రూట్ శక్తివంతమైన ఐరన్ రిచ్ వెజిటేబుల్. ఇది ఇనుమును కలిగి ఉండటమే కాకుండా, ఫోలేట్, విటమిన్ సికి మంచి మూలం కూడా. బీట్‌రూట్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ పెరగడంతో పాటు ఎర్ర రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీనిని సలాడ్‌గా, జ్యూస్‌గా లేదా వెజిటబుల్‌గా తినవచ్చు. ఎరుపు కిడ్నీ బీన్స్: రెడ్ కిడ్నీ బీన్స్ (బీన్స్) ప్రోటీన్, ఫైబర్, ఐరన్ అద్భుతమైన మూలం. శాకాహారులు ఇనుము లోపాన్ని అధిగమించడానికి ఇది ఉత్తమ ఎంపిక, ఎందుకంటే ఇది మొక్కల ఆధారిత ప్రోటీన్, ఇనుము రెండింటినీ కలిగి ఉంటుంది. కిడ్నీ బీన్స్‌ను కూరగాయలు లేదా బియ్యంతో తినడం వల్ల మీ రక్తంలో ఐరన్ పరిమాణాన్ని పెంచుతుంది.

**బెల్లం:** బెల్లం ఒక సహజ స్వీటెనర్.. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీని వినియోగం రక్తహీనతను తొలగించడంలో సహాయపడుతుంది. మీరు బెల్లంను టీలో చేర్చుకోవడం లేదా మీ అల్పాహారంలో చేర్చుకోవడం ద్వారా సులభంగా తినవచ్చు. ఇది ఇనుమును పెంచడమే కాకుండా శక్తిని కూడా అందిస్తుంది. దానిమ్మ: క్రమం తప్పకుండా దానిమ్మపండు తినడం వల్ల శరీరంలో ఐరన్ స్థాయిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఈ పండులో ఐరన్ పుష్కలంగా ఉండటమే కాకుండా మంచి యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. మీరు దీన్ని జ్యూస్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

# ఏ రకమైన ఆహారం ఊబకాయాన్ని ఎక్కువగా పెంచుతుంది?



ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయం ఉన్నవారి సంఖ్య వేగంగా పెరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇది వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి వస్తుంది. కోవిడ్ మహమ్మారి నుండి ఈ తీవ్రమైన వ్యాధి పిల్లలను చాలా ప్రభావితం చేసింది. అందువల్ల పిల్లలు, యువత దీని నుండి సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తోంది. ఊబకాయం కారణంగా మానవ రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అదే సమయంలో అవయవ వైఫల్యం సమస్య కూడా పెరుగుతుంది. మనం ఎలాంటి ఆహారం ఊబకాయాన్ని పెంచుతుందో తెలుసుకుందాం. స్థూలకాయం సాధారణంగా శరీరంలో చాలా కొవ్వు పేరుకుపోయి ఉంటుంది. పెద్దవారిలో ఊబకాయానికి 30 లేదా అంతకంటే ఎక్కువ దీవీ× సాధారణ ప్రమాణం. ఊబకాయం తీవ్రమైన వైద్య పరిస్థితుల ప్రమాదాన్ని పెంచుతుంది. చికిత్సలో మీ ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ, మానసిక ఆరోగ్య మార్పులు ఉంటాయి. కొవ్వు ఎక్కువగా ఉండే జంక్ ఫుడ్ లాంటి క్యాలరీలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. బాల్యంలో ఊబకాయం అనేక వ్యాధులకు కారణమవుతుంది. దీని వల్ల చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బులు, శ్వాసకోశ సమస్యలు వస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. భారతీయ పిల్లల ఆహారపు అలవాట్లలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వారు ఎక్కువ ప్యాక్ చేసిన ఆహారాన్ని ఉపయోగిస్తారు. ఇలాంటి ఆహారం వల్ల లావుగా మారి వివిధ రకాల సమస్యలు వెంటాడుతాయి. పాశ్చాత్య దేశాల కంటే భారతదేశంలో పిల్లలకు ప్యాకేజ్డ్ ఫుడ్స్‌లో చక్కెర ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది పిల్లలలో స్థూలకాయానికి ప్రధాన కారణంగా మారుతోంది. ఈరోజుల్లో బిజీ లైఫ్ స్టైల్ వల్ల చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు జంక్ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినిపిస్తున్నారని, దీంతో సమతుల ఆహారం తీసుకోలేక, పౌష్టికాహారం అందక వారిలో స్థూలకాయం పెరిగిపోతుందన్నారు. పిల్లల్లో స్థూలకాయం పెరగడం వల్ల వారి మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది.

# ప్రకృతిలో దొరికే ఈ ఆకు వల్ల ఎన్ని లాభాలో



మన చుట్టూ ఉండే ప్రకృతిలో ఎన్నో ఔషధ గుణాలు కలిగిన మొక్కలు మనకి లభిస్తూ ఉంటాయి. అయితే కొన్నిటిని మన గడ్డి పిచ్చి మొక్కలుగా చూస్తూ ఉంటాము. మరికొన్ని మొక్కలు రోడ్డు పక్కన పొలాల గట్ల మధ్య కూడా చాలానే లభిస్తూ ఉంటాయి.అలా దొరికేటువంటి మొక్కలలో గంగ పాయల కూర కూడా ఒకటి. ఇవి ఎక్కువగా పల్లెలలో వీటి గురించి బాగా తెలుసు. ఈ మొక్క ఆకు కూడా చాలా మందంగా ఉంటుంది. ఈ మొక్కకు పసుపు రంగు పూలు కూడా పూస్తాయి.కొన్ని ప్రాంతాలలో ఈ మొక్కను పెద్ద పావిలి, పుల్లపాయల వంటి పేర్లతో కూడా పిలుస్తూ ఉంటారు. కొంతమంది వీటిని పప్పు కూరలలో వేసుకోని తినడం వల్ల పప్పుకి రుచి కలుగుతుంది. ఈ గంగ పాయల ఆకులు ఎక్కువగా పీచు పదార్థాలు ఉంటాయి. కనుక ఇందులో ఉండే ఐరన్ ,పొటాషియం, క్యాల్షియం వంటివి శరీరానికి చాలా ఉపయోగపడతాయి. వీటిని ఏ రూపంలో తిన్నా సరే మన శరీరంలో రక్తం శాతం పెరుగుదలకు సహాయపడుతుంది. అలాగే గంగపాయల కూర లో ఉండేటువంటి విటమిన్స్ వల్ల కంటికి సంబంధించిన సమస్యలను దూరం చేసుకోవచ్చు. ఎముకలు దృఢంగా తయారవ్వడానికి దంతాలు బలంగా తయారవ్వడానికి ఈ ఆకులు చాలా ఉపయోగపడతాయి. ఈ ఆకుకూరలు ఎక్కువగా ఉపయోగించడం వల్ల ఎన్నో రకాల వ్యాధులను కూడా దూరం చేస్తుందట. గంగ పాయల ఆకులు ఎక్కువగా ఒమేగా-3 ఉండడంవల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వును సైతం తగ్గించి గుండెకు రక్షణ కలిగించేలా చేస్తుంది. ఈ ఆకుల నుంచి తీసిన రసం చాలా రకాలుగా ఉపయోగపడుతుంది.. ఈ రసం వల్ల ఏదైనా గాయాలు అయినా ఈ రసం పిండితే రక్తం రావడం ఆగిపోతుంది. నోటిలోని దంతాలు పుచ్చు పట్టిన ఈ ఆకు రసం ద్వారా బయటికి రప్పించవచ్చుట.

# మోకాళ్ల నొప్పులా.. ఈ ఆహారాల జోలికి వెళ్ళకండి?



ప్రస్తుతం ఉన్న కాలం లో వయసుకు సంబంధం లేకుండా చాలామందికి మోకాళ్ల నొప్పులు, చేతి కండరాలు ఇతర వంటివి చాలా మందికి వస్తూనే ఉన్నాయి. అయితే మనం తినే ఆహార పదార్థాల వల్ల కూడా మనకు తెలియకుండానే నొప్పులు వస్తున్నాయని పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు.అందుకే అలాంటి ఆహార పదార్థాలను దూరంగా ఉండడం మంచిదట.మరి ఆ ఆహార పదార్థాలు ఏంటో ఇప్పుడు ఒకసారి చూద్దాం.ముఖ్యంగా ఉప్పు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల నొప్పులు వస్తాయట. ముఖ్యంగా టేస్టింగ్ సాల్ట్ వంటి ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కూడా చాలా ప్రమాదమని నిపుణులు తెలియజేస్తున్నారు.చక్కెర ద్వారా తయారు చేసే పదార్థాలను తినడం వల్ల కూడా మోకాళ్ల నొప్పులు వస్తాయి. వీటిని తినడం తగ్గించాలి. తీపి పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల శరీరం చాలా ఇబ్బందులకు గురవుతుందట. పాలకోవా ,పన్నీరు, జున్ను వంటి వాటిని తినకపోవడమే ఉత్తమం. వీటిని ఎక్కువగా తినడం వల్ల మదం ఎక్కిన ఫీలింగ్ కలుగుతుంది. ఒమేగా సిక్స్ ఫ్యాటీ యాసిడ్ ఉన్నటువంటి ఆహారాలను సైతం తినడం వల్ల ఎక్కువగా మోకాళ్ల నొప్పులకు దారితీస్తున్నాయట. మనం ఏదైనా చేసుకునేటప్పుడు ఫ్రై చేసిన లేదా ప్రాసెస్ చేసినటువంటి ఆహార పదార్థాలను తరచు ఎక్కువగా తింటూ ఉంటారు ఇలాంటివి తినడం వల్ల కూడా మోకాళ్ళ నొప్పులు వస్తాయట. ముఖ్యంగా మనం తినేటువంటి ఆహార పదార్థాల వల్ల మన ఆరోగ్యం కూడా ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్ ఆహార పదార్థాలకు అలవాటు పడితే ఖచ్చితంగా మన శరీరంలో విపరీతమైన కొవ్వు పేరుకపోయి అధిక బరువు వల్ల నడవలేని పరిస్థితి కూడా ఏర్పడుతుంది. కొన్ని కొన్ని సార్లు వీటివల్ల గ్యాస్ సమస్య కూడా పెరిగి చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే సాధ్యమైనంత వరకు ఎక్కువగా ఆకుకూరల వంటకాలను తినడం మంచిది.

# వాపు రావడానికి కారణం ఏమిటి?

శరీరంలో ఆకస్మిక వాపు , నొప్పిని ఎడెమా అంటారు. ఇది సాధారణంగా పాదాలు, మోకాలు , చీలమండలలో వాపుకు కారణమవుతుంది. కొన్నిసార్లు ఇది ముఖం మీద కూడా కనిపిస్తుంది. ఈ సమస్య గర్భిణీ స్త్రీలు , వృద్ధులలో ఎక్కువగా కనిపిస్తుంది. నేటి ఆధునిక జీవితంలో ఈ సమస్య యువతలో కూడా కనిపిస్తోంది. కణజాలంలో అదనపు ద్రవం పేరుకుపోయినప్పుడు ఈ సమస్య ఏ వ్యక్తిలోనైనా సంభవించవచ్చు. అలాగే ఎక్కువ సేపు కూర్చున్నప్పుడు లేదా నిలబడినప్పుడు ఈ సమస్యలు వస్తాయి. ఈ సమస్య సాధారణంగా వేసవిలో కనిపిస్తుంది. అదేవిధంగా, అధిక ఉప్పు తీసుకోవడం , మందుల యొక్క దుష్ప్రభావాలు ఎడెమా సమస్యలను కలిగిస్తాయి. మీరు స్పష్టమైన కారణం లేకుండా వాపును అనుభవిస్తే, వైద్యుడిని సంప్రదించండి. మీరు దీన్ని ఇంట్లో ప్రయత్నించాలనుకుంటే, ఉబ్బిన ప్రదేశంలో 15 సెకన్ల పాటు నొక్కి, ఆపై కుహరం కనిపిస్తే, వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లడం మంచిది. దీని తరువాత, కొన్ని పరీక్షల తర్వాత, డాక్టర్ ఎడెమా ఉందా లేదా అని తనిఖీ చేస్తాడు. మీరు కాలేయ వ్యాధి , మూత్రపిండాల వ్యాధి వంటి ఏదైనా వ్యాధిని కలిగి ఉంటే మీరు ఎడెమాను నిరోధించలేరు. అయితే, అధిక ఉప్పు తీసుకోవడం మాత్రమే ఈ సమస్యను నివారించగలదు. ఉప్పు తక్కువగా తినాలి. క్రమంగా ఈ సమస్యను తగ్గిస్తుంది. ఎడెమా సమస్యతో బాధపడేవారికి, వైద్యులు మూత్రవిసర్జన ఔషధం తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ ఔషధం మూత్ర నాళం నుండి ద్రవం , ఉప్పును తొలగించడంలో చాలా సహాయపడుతుంది. ఈ ఔషధాన్ని నీటి మాత్రలు అని కూడా అంటారు. అయితే వైద్యుల సలహా మేరకు ఈ తరహా మాత్రలు వేసుకోవడం మంచిది. మీరు ఎక్కువసేపు కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు మీ కాళ్లకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ఎడెమా సమస్య ఉన్నవారు మేజోళ్ళు (కట్టు) ఉపయోగించవచ్చు. ఇది ఎడెమా సమస్య నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఎక్కువసేపు కూర్చోవద్దు లేదా నిలబడవద్దు. ఇది మీ ఎడెమా సమస్యను తగ్గిస్తుంది. డాక్టర్ సూచించిన మందులను తీసుకోండి , డాక్టర్ చెప్పిన సూచనలను అనుసరించండి.



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110